భాద్యతలు చేపట్టిన ప్రభుత్వ వైద్యులు

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని రాయలచెరువు ప్రాతమిక ఆరోగ్య కేంద్రంలో నూతన వైద్యులు దేవరాజ్ మంగళవారం పదవి భాద్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నగరి పట్టణం నుండి రాయలచెరువు ప్రాతమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధిత ప్రభుత్వ వైద్యఅధికారులు నియమించి పంపినట్లు వైద్యులు దేవరాజు తెలిపారు. కాగా ఇక్కడ పనిచేసిన వైద్యురాలు సుహాసిని ఉన్నత చదువులు (పి జి)చదవడానికి తిరుపతి వెళ్లారు.

పశువుల వ్యాధి వ్యాప్తి చెందకుండా నివారించండి

విశాలాంధ్ర-రాయదుర్గంటౌన్: పశువులకు కొత్తగా సోకిన లింప్ స్కిన్ వైరస్ వ్యాధి ప్రబలకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి నాగార్జున కోరారు. మంగళవారం పట్టణ ప్రధాన రహదారుల్లో పశువుల గుంపులను పరిశీలించారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందని, పశువులు పై ఉన్న గుల్లలు పగిలి రక్తస్రావం అవుతు పశువులు మృతి చెందడం జరుగుతుందన్నారు. పట్టణంలో వినాయక సర్కిల్ మురుకులు రోడ్డు ,కోతి గుట్ట, లక్ష్మీ బజార్, బి టి పి రోడ్డు ఏరియాల్లో పశువులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయన్నారు. యజమానుల సైతం పట్టించుకోకపోవడంతో వ్యాధి తీవ్రత ఎక్కువ అవుతుంది అన్నారు. పశు వైద్యులకు చూపించడం గాని, వ్యాక్సిన్ వేయించడం గాని పశువుల యజమానులు పట్టించుకో కపోవడం వల్లే వ్యాధి ప్రబలుతుందన్నారు. పశు వైద్యులు వ్యాధి పట్ల అవగాహన కల్పించకపోవడం ప్రధాన కారణమన్నారు. వ్యాధి సోకిన పశువులు జనజీవన స్రవంతిలో కలిసిపోయి బొబ్బలతో కూడి రక్తస్రావం చేసుకుంటూ తిరుగుతున్నాయన్నారు. గత మూడు రోజులుగా వ్యాధి తీవ్రత ఎక్కువైందన్నారు. వ్యాధి సోకిన పశువుల ప్రక్కన జనాలు తిరగడానికి భయపడుతున్నారన్నారు. అధికారుల స్పందించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి గురుస్వామి, పట్టణ కార్యదర్శి నరసింహులు, సిపిఐ నాయకులు తిప్పేస్వామి, నిరంజన్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హెూదా సాధనకై నేడు ధర్నాలు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ప్రత్యేకహెూదా సాధన లో ఎన్నికల్లో ఎంపీ,ఎమ్మెల్యేల ను గెలిపిస్తే...మోడీ తల వంచి ప్రత్యేక హెూదా సాధి స్తామని బీరాలపల్లికి ఉన్న ముఖ్యమంత్రి ఇప్పుడు మాట తప్పి మడమతిప్పడని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ జగన్మోహన్ రెడ్డి తీరుపై ఘాటుగా విమర్శించారు.సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాపింతంగా 16న నేడు(బుధవారం) మండల, నియోజకవర్గం కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు చేపట్టాలి. ప్రత్యేకహెూదా, విభజన హామీలు పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వం విఫల మైందన్నారు. విశాఖ ఉక్కు, అమరావతి రాజధానిసాధించడంలో మాట తప్పిన మడమ తిప్పిన ప్రభుత్వాన్ని నిలదీయాలన్న ఉద్దేశ్యం తో నేడు ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు పెట్టుకొన్నారు. అనంతపురముసెంట్రల్ యూనివర్సిటీ, ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుక బడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలన్న అంశాలపై కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని ఉద్యమం చేప ట్టు తున్నట్లు సీపీఐ జిల్లాకార్యదర్శి సి. జాఫర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీరాములు, రాజేష్, లింగంమయ్య, అల్లిపిరా, మనోహర, బిందెల నారాయణస్వామి, బంగారుబాష, జయమ్మ, కుళ్ళాయమ్మ, వరలక్ష్మి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా మందులు పంపిణీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని గొడిసెలపల్లి గ్రామ సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి ఆధ్వర్యంలో గోడిసెలపల్లి ఆరోగ్య కేంద్రం డాక్టర్ జస్వంత్ ఆదేశాల మేరకు మండలం కూడ్లురు గ్రామంలో సిజినల్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో జ్వరం ప్రజలలో తీవ్ర తరం అవుతున్న నేపథ్యంలో మంగళవారం ఇంటి ఇంటికి వెళ్లి వారికీ మందులు పంపిణీ చేస్తున్నారు. ఆశా వర్కర్స్ తో కూడ్లురు వాలంటీర్స్ జ్వరంతో బాధ పడుతున్న వారికీ మందులు పంపిణీ చేశారు. మందులు పంపిణీ చేయడం గ్రామ సర్పంచ్ అద్భుత ఆలోచనలకు పని తీరుకు నిదర్శనం అని గ్రామ ప్రజలు ప్రశంసించారు.

17న ద్విచక్ర వాహనాలు వేలం

విశాలాంధ్ర-రాయదుర్గం: సెబ్ పరిధిలోని ప్రొహిబిషన్ని ఎక్సైజ్ నేరములలో, పట్టుబడిన ద్విచక్ర కారు మరియు ఆటోలను వివిధ వాహనములను 17వ తేదీన ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ అనంతపురం వారి ఆధ్వర్యములో రాయదుర్గం స్టేషన్ ఆవరణము నందు బహిరంగ వేలము వేస్తామని సెబ్ ఇన్స్పెక్టర్ హిమబిందు తెలిపారు.ఆసక్తి కలవారు ఐదు వేల రూపాయలను ధరావతు రుసుము చెల్లించి వేలము పాటలో పాల్గొనవచ్చు అని ప్రకటనలో తెలిపారు.

హుండిలో నగదు చోరీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలోని షిర్డిసాయి బాబా ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున హుండిలో నగదు చోరీ అయినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు షిర్డిసాయబాబా ఆలయంలో ప్రతి నెల హుండి లెక్కించే వారమని గత మూడు నెలలుగా హుండిని తెరవలేదని, గుర్తు తెలియని వ్యక్తులు హుండిలో నగదు సుమారు రూ.60వేలు పైగా ఉండవచ్చని వారు తెలిపారు. బొమ్మనహాళ్ ఎస్సై శివ సంఘటనాస్థలాన్ని పరిశీలించారు.

దివ్యాంగునికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని సిపిఐ కాలనీ 12వ వార్డులో మంగళవారం సిపిఐ కౌన్సిలర్ అరుణా భర్త గంగరాజు దివ్యాంగునికి

నగదు 10వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ కాలనీలో నివసిస్తున్న దివ్యాంగుడైన భాస్కర్ అనే వ్యక్తి గృహము ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూటై గృహంలో ఉన్న విలువైన సామాన్లు, గృహానికి ఉన్న ఎలక్ట్రిక్ వైరంతా కాలిపోయి తీవ్రంగా నష్టపోయాడు. ఈ సమాచారం తమకు తెలిసిన వెంటనే తాము అతని గృహానికి వైరింగ్ అంతా చేపించి, పదివేల రూపాయలు నగదు అందజేశామన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు మాట్లా డు తూ తన పేద తనని, అవిటితనాన్ని చూసి తనకు ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్ అరుణా భర్త గంగరాజుకు ధన్యవాదాలు తెలుపుతు న్నా ను. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

కళా ఉత్సవ్ పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఈనెల 22వ తేదీ నుంచి న్యూఢిల్లీ వారి కళా ఉత్సవంలో భాగంగా సంగీతము , నృత్యము, చిత్రలేఖనము , వంటి తదితర 10 విభాగాల్లో విద్యార్థిని విద్యార్థులకు పోటీలు జరుగుతాయని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు 2022 23 విద్యా సంవత్సరం చెందిన ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఇందులో పాల్గొనడానికి అర్హులని వివరాలకు డైట్ కళాశాల లెక్చరర్ లక్ష్మి 9440944737 అను నెంబర్ నందు సంప్రదించాలన్నారు.

హెచ్ఐవిపై అవగాహన

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలోని బిసి కాలనీ సుంకులమ్మ దేవాలయం దగ్గర చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలోమంగళవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా హెచ్. ఐ. వి పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోవాలని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ జోనల్ సూపర్వైజర్ కె.పెద్దన్న, హెచ్. ఐ. వి ఎలా వస్తుంది ఎలా రాదు, హెచ్. ఐ. వి సోకినవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలియజేశారు. టెక్నీషియన్ నూర్ బాషా, పి.హెచ్.న్ మునెమ్మ, జయభరతి, ఏ.న్.ఎం శ్రావణీ, రేష్మా, సూపర్వైజర్ శర్మస్ వలి, జోనల్ సూపర్ వైజర్ పెద్దన్న, లింక్ వర్కర్స్ , భారతీ, డీవీ నాగరాజు, పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్ద పప్పూరు మండలంలోని దేవుని ఉప్పలపాడు గ్రామ పొలాలలో మంగళవారం ఉద్యావన శాఖ అధికారి ఉమాదేవి ఆధ్వర్యంలో చీనీ తోటలలో తోట బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనీ తోటలలో సేంద్రీయ ఎరువులు, పశువుల ఎరువు, వాన పాముల ఎరువు, వేప, ఆముదం, కానుగ వేసుకోవాలన్నారు.పచ్చిరొట్ట, జీలుగ, జనుము, పిల్ల పెసర, ఉలువలు ఎకరాకు 6 నుండి 8 కిలోల వేసి 50 రోజుల తర్వాత దున్నాకోవాలన్నారు. ఆర్బికే అధికారి జి హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-విడపనకల్లు: జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అనంతపురం వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ను నగరంలోని ఆర్అండ్‌బి లో అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ వై. శివరామరెడ్డి. వైఎస్సార్ నాయకులు పాల్తూరు మాలింగ, డొనెకల్లు రాంబాబు, రేణుమాకుల పల్లి సర్పంచ్ రామాంజనేయులు కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చదువులతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకొని అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలుగుదేశం పార్టీ సత్యసా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. నాయకులు సామకోటి ఈశ్వరయ్య, సయ్యద్ బాషా, వెంకట నాయుడు , వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ , అధ్యాపకులు ఆదినారాయణ , ఓబయ్య, దస్తగిరి చంద్రమోహన్ , వెంకట కృష్ణయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రఘునాథ్‌రెడ్డిపై హత్యానేరం కేసు నమోదు చేయాలి

రూ.25 లక్షలు పరిహారం అందించాలి

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు డిమాండ్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లు గ్రామానికి చెందిన ఓ మైనార్టీ కుటుంబానికి చెందిన సలీమ్‌బాష, షేకున్‌బీ, వీరి కుమారుడు మన్సూర్‌బాషలు ఈ నెల 11న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడగా ఇందులో షేకున్‌బీ(52), మన్సూర్‌బాష (27) బళ్లారి విమ్స్‌లో చికిత్స పొదుతూ మృతి చెందారు. సలీమ్‌బాష పరిస్థితి విషమంగా ఉంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి. టిడిపి పోలిట్‌బ్యూరో కాలవ శ్రీనివాసులు, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మెన్ చంద్రహాస్, టిడిపి నాయకులు కొత్తపల్లి తిమ్మరాజు బళ్లారి విమ్స్‌లో ఉన్న మైనార్టీ కుటుంబాల మృతదేహాలను సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎవరూ అధైర్యపడవద్దని, మీ కుటుంబానికి అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకునే విదంగా పోరాటం చేస్తుందని, ఎంతదూరమైనా వెళతామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మైనార్టీ కుటుంబాలను ప్రాణంతీసిన కణేకల్లు హెడ్‌కానిస్టేబుల్ రఘునాథ్‌రెడ్డి పై హత్యానేరం కేసు నమోదుచేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, ఆయన పై చట్టరమైన

చర్యలు తీసుకోవాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రూ.25లక్షలు కుటుంబానికి నష్టపరిహారం అందించాలని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగకకపోతే తెలుగుదేశంపార్టీ తరుపున బాధిత కుటుంబానికి న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని మాజీ మంత్రి కాలవ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్, హీరేహాళ్ మండల కన్వీనర్ల బలరమిరెడ్డి, హనుమంతరెడ్డి, మైనార్టీ నాయకులు కడ్డిపుడి మహబూబ్‌బాష, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, మల్లిడు శ్రీనివాసులు, ఉద్దేహాళ్ నాగరాజు,కావలి రాము, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి 13 ఏళ్ల బాలిక మృతి

విశాలాంధ్ర-గుంతకల్లు: వైద్యో నారాయణో హరి అనే పదానికి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన వైద్యులే నిర్లక్ష్యంగా వ్యవహరించి విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోయేలా వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ విమర్శించారు మంగళవారం మృతి చెందిన బాలిక కుటుంబానికి మద్దతుగా సిపిఐ నాయకులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద బాలిక మృతి పట్ల రోదిస్తూ నిరసనలు చేపట్టారు బాలిక మృతికి గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ హరి ప్రసాద్ నిర్లక్ష్యం వల్లే మృతి చెందిందని 25 లక్షలు కుటుంబ సభ్యులకు చెల్లించాలని నినాదాలు చేశారు.తాజాగా రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏమాత్రం మారలేదని సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ ఆరోపించారు. గుంతకల్లు పట్టణంలోని హనుమేష్ నగర్ కు చెందిన మస్తానీ రఫిక్ దంపతుల కుమార్తె ముబీనా బేగం 13

సం సోమవారం ఆమెకు చిన్నపాటి జ్వరం రావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఐదు రోజులపాటు ఆసుపత్రిలో ఎవరు పట్టించుకోలేదని బాలికకు తీవ్రత ఎక్కువ కావడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయడంతో అక్కడ కూడా చికిత్స అందలేదు మళ్లి వైద్యులు కర్నూలు ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేయడంతో కర్నూలు ఆసుపత్రిలో బాలిక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే బాలిక మృతి చెందిందని బంధువులు ఆరోపించారు.సదరు సూపర్డెంట్ హరిప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలిక ప్రాణం కాపాడతారని ఆసుపత్రికి వస్తే వైద్యులు బాలిక ప్రాణానికే ముప్పు తెచ్చారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఇటువంటి ఘటనలు పునరుత్వం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్ విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవేంద్ర,ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, ఏ ఐ ఎస్ ఎఫ్ నియోజకవర్గం కార్యదర్శి వెంకట్ నాయక్,సీపీఐ నాయకులు మక్బుల్ బాషా,దౌలా, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

మరొకరు పరిస్థితి విషమం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కుటుంబ కలహాలలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా... అందులో ఇద్దరు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బళ్లారి విమ్స్ లో మంగళవారం చోటుచేసుకుంది.. బాధితులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు మండలం ఉంతకల్లు గ్రామానికి చెందిన సలీం భాష, షెకున్ బీ దంపతులకు ముగ్గురు కుమారులు. చివరి కుమారుడు మన్సూర్ భాషకు కనేకల్లు పట్టణంలో హసీనాబీ తో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. హసీనాబీకు మానసిక సితి బాగోలేక విచిత్రంగా ప్రవర్తిస్తూ ఉండేది. అప్పుడప్పుడు అత్త, మామ, భర్త ,పక్కింటి వారిపై ఎప్పుడు గొడవ దిగేది. దీంతో భర్త మన్సూర్ భాష బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయగా పోలీసులు సర్ది చెప్పి పంపించారు. అయితే కొద్ది రోజుల క్రితం కనేకల్ పోలీస్ స్టేషన్లో హసీనాబీ ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆరు రోజుల క్రితం కనేకల్ పోలీసులు తండ్రి సలీం భాష, కొడుకు మన్సూర్ భాషను పిలిపించారు. అక్కడ పోలీస్ స్టేషన్లో మాట్లాడగా మీరు బయటకు వెళ్లి సర్దు చేసుకోండి అంటూ పోలీసులు చెప్పి పంపించారు. హసీనాబాను ఇంటి వద్ద పంచాయతీ చేసుకుంటుండగా ఇరువర్గాల వారు వాదనలు చేసుకున్నారు. దీంతో హసీనా భాను కుటుంబ సభ్యులు షఫీ, జిలాన్, కాజాపీరా, దాదా పీరా, మునాఫ్ లు కలిసి తండ్రి కొడుకులను కొట్టడమే కాకుండా హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డి ని పిలిపించి నలుగురు మధ్య ఇష్టానుసారంగా మాట్లాడి పంపించారు. ఇంటికి వచ్చిన తండ్రి కొడుకులు కోడలు హసీనాబీ మతిస్థిమితం కోల్పోయి ఇష్టానుసారంగా ప్రవర్తించడంతో మనస్థాపానికి లోనే ఈనెల 11వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి సలీం భాష ఇతని భార్య శెకున్ బీ, మన్సూర్ భాషలు పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు బళ్లారి విమ్స్ లో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మన్సూర్ భాష (26) మృతి చెందాడు. మధ్యాహ్నం 4 గంటలకు తల్లి శేకున్ బీ మృతి చెందింది. తండ్రి సలీం భాష బళ్లారి విమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయంపై సీఐ యుగంధర్ మాట్లాడుతూ కుటుంబ కలహాల నేపథ్యంలోనే సలీం భాష, భార్య శేకున్‌బీ, కుమారుడు మన్సూర్ భాషలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని, చికిత్స పొందుతూ మంగళవారం మన్సూర్ భాష, షేకున్ బీ మృతి చెందినట్లు తెలిపారు. సలీం భాష పెద్ద కుమారుడు మహబూబ్ బాషా ఫిర్యాదు మేరకు ఐదు మంది షఫీ, జిలాన్, ఖాజా పీర్, దాదా పీర్, మునిసఫ్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-శెట్టూరు: మండల కేంద్రంలోని మంగళవారం గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పుస్తక ప్రదర్శన గురించి జ్ఞాన వికాస్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు జరిగేనష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాదికారి రజిని, ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, రఫీ, కిషోర్, సిబ్బంది గోపి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండల కేంద్రంలోని కూడేరు గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాదికారి రాధమ్మ, సిబ్బంది రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న శాఖ గ్రంథాలయం లో గ్రంథాలయాధికారి రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలపై అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రాయదుర్గం శాఖ గ్రంథాల అధికారి కాసు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో రెండో రోజు55 వా గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకేపరీక్ష పుస్తకలను చదవడం, ఇప్పటినుండి అలవాటు చేసుకోవాలని సూచించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు బద్రి నారాయణ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం దినచర్యక పాటించాలన్నారు. ఈ విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠకులు పాల్గొన్నారు.

యాడికి: 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా యాడికి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి మధుసూదన మంగళవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు జయరాం త హారుణ్ మహేశ్వరి హాజర య్యారు. పాఠకులు వెంకటేష్, చాందు, మోహన్, వినయ్, పురుషోత్తం, రాముడు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: విద్యార్థి పుస్తక పఠనం ద్వారా అపారమైన జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు తిరుమల రావు, ఉపాధ్యాయులు కేశవ, మంజుల, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

రాప్తాడు: గ్రంథాలయం పుస్తకాల పూదోట వంటిదని లైబ్రేరియన్ వీరనారాయణరెడ్డి అన్నారు. 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది సాకే ముత్యాలమ్మ, లక్ష్మీనారాయణమ్మ ఉన్నారు.

వ్యాలీగ్రీన్ గార్మెంట్స్ పై దాడి దుర్మార్గం

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: కరువు నేలలో సామాజిక సేవ చేసి వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న వాలి గ్రీన్ గార్మెంట్స్ సమస్త పై దాడి చేసి దాదాపు 35 లక్షల ఆస్తి నష్టం చేసిన సంఘటన పెరికి పందుల చర్యని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి జాఫర్ నేతృత్వంలోని బృందం వాలి గ్రీన్ గార్మెంట్స్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను సమస్త యజమాన్యం పెరుమాళ్ళ జీవానందరెడిని అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జీవనోపాధి లేక ఈబ్బందులు పడుతున్న మహిళల ఉపాధి కోసం నిర్వహిస్తున్న వ్యాలిగ్రీన్ గార్మెంట్స్ లో 1000 మంది శిక్షణపూర్తిచేసుకున్నారన్నారు.త్వరలోనే గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న వాల గ్రీన్ గవర్నమెంట్ ఫ్యాక్టరీలో వారికి ఉపాధి కలిగిస్తారు. ఇంతలోనే కొంతమంది దుండగుల చర్య వలన అగ్నిప్రమాదంలో దగ్ధమైపోవడం తో పేద మహిళలకుఉపాధి అవకాశాలు కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. పనులులేక వలస వెళు తున్నటువంటి తరుణంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నటువంటి పెరుమాళ్ళజీవానందరెడ్డి పై ఇలా చేయడంచాలా దుర్మార్గం. దుండగులు నిప్పు పెట్టడం వలన, అందులో ఉన్న మిషనరీస్ దాదాపుగా పూర్తిగా దగ్ధం అవడం జరిగింది...దాదాపుగా 35లక్షల రూపాయలు నష్టం వాటిల్లడం జరిగింది.పెరుమాల జీవనంద రెడ్డి గుంతకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాంతాలకతీతంగా కుల మాతలకు అతీతంగా, అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం నెరమైందా?అని జాఫర్ ప్రశ్నించారు. వైసీపీ నేతలు అనుయాయులు ఈ దాడి కి పాల్పడి ఉంటారన్న అభిప్రాయం సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు కేశవరెడ్డి,సూర్యనారాయణరెడ్డి,వీర భద్రస్వామి, రామదాసు, రహీం, నాగరాజు, నారాయణస్వామి, వు శే న్ బి.మఖ్బుంబి, సారాంబి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పంచాయతీ

కార్మికులు, స్వచ్ఛ భారత్ కార్మికులు పెండింగ్లో ఉన్న పదినెలల జీతాలను వెంటనే విడుదలచేసి వారి ఖాతాలో జమ చేయాలని ఉరవకొండ నియోజకవర్గ ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎంబీ చన్నరాయుడు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట స్వచ్ఛ భారత్ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకుని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పంచాయతీ కార్మికులు అరకొర జీతాలతో కుటుంబాలు గడుపుతున్నామని, ప్రభుత్వం స్పందించి వారికి వచ్చే జీతాలను పెంచి పనికి తగ్గ వేతనం యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర, దుర్గన్న, తిప్పయ్య, గంగన్న, ఓంకారి, సుంకన్న, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్ సమీప నుంచి వీరశైవ కాలనీలోకి వెళ్లి రహదారిని సీసీ రోడ్డుగా నిర్మాణం చేపట్టే పనులు మంగళవారం ప్రారంభించారు. ఈ పనులను ఎంపీపీ చంద్రమ్మ, జడ్పిటిసి సభ్యులు పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు పర్యవేక్షించారు. రోడ్డు పనులు పూర్తిగా నాణ్యతతో నిర్మించాలని వారు తెలిపారు. ఉరవకొండ పట్టణంలో దాదాపు 5 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రి స్వామి, రాష్ట్ర డైరెక్టర్లు గోవిందు, వెంకటేశులు కో ఆప్షన్ సభ్యులు సలీం, బసవరాజు, మల్లికార్జున, అంజి, ఓబన్న, వార్డు సభ్యులు ప్రభాకర్, బ్యాళ్ళ ప్రసాద్, సలీం, పంచాయతీరాజ్ ఇంజనీర్ మధు, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 16, నవంబర్ 2022

సత్యసాయి సేవలు కొనసాగిస్తాం

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్యసాయి సేవలు నిరంతరం కొనసాగిస్తామని సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ తెలిపారు. మంగళవారం సత్యసాయి విమానాశ్రయం ఏర్పడి 31 సంవత్సరాలు అయిన సందర్భంగా రత్నాకర్ తో పాటు జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఎయిర్ పోర్ట్ లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ బాబా ముందు చూపుతో 31 ఏళ్ల క్రితమే ఎయిర్ పోర్ట్ ను నిర్మించారన్నారు. మానవాళికి బాబా ఎన్నో సేవలు అందించారన్నారు. బాబా చూపిన మార్గంలోనే ట్రస్ట్ సేవ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఈనెల 18 నుంచి జయంతి వేడుకలు వైభవంగా ప్రారంభం కానున్నాయన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ బాబా దూర దృష్టితో నిర్మించిన ఎయిర్ పోర్టు వి వి ఐ పి లు రావడానికి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు, ఎయిర్ పోర్టు డైరెక్టర్ సాయినాథ్, ఆర్డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, సిబ్బంది పాల్గొన్నారు.

సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట: సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ అయానా 250 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ లో పని చేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి, అధికార పార్టీకి చెందినటువంటి బంధువులకు సంబంధించిన గన్ సన్ సెక్యూరిటీ ఏజెన్సీ ఇక్కడ కొనసాగుతుంది. ఇదే అదునుగా ఇక్కడ ఉన్నటువంటి గన్ సన్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ ఏజెన్సీ పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు గత కొంతకాలంగా జీతభత్యాలు సక్రమంగా చెల్లించలేదు. ఈ విషయమై గత కొంతకాలంగా ఇక్కడ పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ సిబ్బంది ఆందోళన చేస్తున్నారు. మాకు తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని, అడిగినటువంటి సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేయడానికి కూడా ప్రయత్నించారు. కానీ సంబంధిత ప్లాంట్ యాజమాన్యం, సెక్యూరిటీ ఏజెన్సీ అధికార పార్టీకి సంబంధించినదని, ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత కంపెనీ యాజమాన్యం స్పందించి, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి. లేని పక్షంలో కార్మికుల అండగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా భారీ ఉద్యమం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇలియాజ్, రాజేష్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-తలుపుల: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి వజ్ర భాస్కర్ రెడ్డి తలుపుల మండల పరిధిలోని ఓబులరెడ్డిపల్లి గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఓబులరెడ్డిపల్లి ప్రభుత్వ జిల్లా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను మాట్లాడి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం,దుస్తులకు,సంబందించిన తదితర అంశాల మీద వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అశోక్, రామచంద్ర ,గణేశ్,వెంకటేశ్,ఓ బులరెడ్డి,రవి, మనోహర్, పీరమ్మ,అంజినప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

లలిత నాట్య కళానికేతన్ అవార్డులు కైవసం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇటీవల బెంగళూరులోని యలహంకలో గల అంబేద్కర్ భవన్లో వాగ్దేవి సంస్థ వారు నిర్వహించిన కార్తీక నృత్యోత్సవములో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం కు చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్.. బాబు బాలాజీ ,కమలా బాలాజీ, వారి శిష్య బృందముల వారికి అవార్డుల ను కైవసం చేసుకున్నారు. శిష్య బృందం వారు ప్రదర్శించిన నాట్య ప్రతిభను ప్రదర్శించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. నాట్య ప్రతిభలో రామ లాలిత్య ప్రదర్శించిన వారితో పాటు 11 మంది నాట్య కళాకారులను కార్తీక నంది అవార్డులు ప్రధానం చేశారు. అనంతరం నాట్య గురువులైన బాబు బాలాజీ, కమలా బాలాజీలను వాగ్దేవి సంస్థ వారు సన్మానించి, నాట్య నంది అవార్డులను కూడా ప్రధానం చేస్తూ, ఘనంగా సత్కరించారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని న్యామద్దల గ్రామంలో అండర్ 14, 17 బాలికల మరియు బాలుర జిల్లాస్థాయి పాఠశాల క్రీడా ఎంపిక పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి మండల ఎంపీపీ శ్రీశైలం ప్రవీణరమణ, జడ్పీటీసీ మైలారపు గోవింద రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలన్నారు. కార్యక్రమంలో పాటశాల చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ శివప్రసాద్, వైసిపి నాయకులు రామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ అశోక్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రైతులందరూ కూడా పండ్ల తోటల పెంపకంలో తగిన జాగ్రత్తలు వహించినప్పుడే పంట అధిక దిగుబడి వస్తుందని ప్రాజెక్టు డైరెక్టర్ డిడబ్ల్యూఎంఏ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామంలో రాజేంద్రప్రసాద్ అనే రైతు పొలంలో పండ్ల తోటల పెంపకంలో భాగంగా రోజా పూల మొక్కలను నాటి నీరు పోయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకంలో ఈ సంవత్సరము నుండి కొత్తగా పూల మొక్కలు పెంపకంలో కూడా ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం అందిస్తోందని, వాటిని రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి,జేఈ నాగేంద్ర, టీఏ. చంద్రకళ, ఫీల్డ్ అసిస్టెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార సంఘాల వారోత్సవాలు

విశాలాంధ్ర-రొళ్ళ: స్థానిక మండల కేంద్రంలో 69వ సహకార సంఘాల వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సింగిల్ విండో అధ్యక్షులు మోతిరామ్ నాయక్ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది కష్టపడి పనిచేసి తమ సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నవంబర్ 14వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సింగిల్ విండో డైరెక్టర్ సూర్య ప్రకాష్ గౌడ్, సీనియర్ ఆడిటర్ అమర్ నాథ్, జూనియర్ ఆడిటర్ వెంకటరెడ్డి, రొళ్ల మరియు అగళి పీఏసీఎస్ సీఈవోలు హనుమంతరాయ, భోజన్న మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

17న గోరంట్ల లో యధావిధిగా పశువుల సంత

విశాలాంధ్ర-గోరంట్ల: జిల్లా కలెక్టర్ మరియు జంతు సంరక్షణ శాఖల ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లాలోని గోరంట్ల పట్టణంలో యధావిధిగా గురువారం 17వ తేదీన వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పశువుల సంతను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి ఆనంద్ విలేకరులకు తెలిపారు. ఇటీవల పశువులకు సోకుతున్న లంపి వైరస్ కారణంగా పశువులకు వైరస్ సోకకుండా పూర్తిగా పశువుల సంతలను రద్దు చేశారు. అయితే వైరస్ పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో రైతులు ఇబ్బందులు పడకుండా పశువుల సంతలను యధావిధిగా ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు.

భూ కబ్జాలకు అక్రమ లేఅవుట్లకు అడ్డగా నియోజకవర్గం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బలలో భూ కబ్జాలకు, అక్రమ లేఅవుట్లుగా మారిపోయాయని సిపిఐ నాయకులు జింకా చలపతి, ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ భూ కబ్జాలకు అక్రమ లేఔట్లకు ప్రభుత్వ అధికారులే మొదటి ముద్దాయిలుగా ఉంటూ, సహకరించడం వల్లనే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నాలుగు మండలాల్లో గల అధికార పార్టీకి చెందిన నాయకులకు,ఈ అధికారులు బాహాటంగా సహకరించడం వల్లనే జరుగుతోందని వారు ఆరోపించారు. ఈ భూకబ్జా, అక్రమ లేఅవుట్ల దందాపై కలిసి వచ్చే వారందరినీ, కలుపుకొని ఉద్యమానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. పట్టణ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేద్దాం

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ పెనుకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ బీకే పార్థసారథి గృహమునందు మంగళవారం పెనుకొండ, సోమందేపల్లి, గోరంట్ల మండల కన్వీనర్లు గ్రామకమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలతో సమావేశం నిర్వహించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలంటే దానికి మూల స్తంభాలు గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులదే, అధ్యక్షులు కార్యదర్శులు ప్రజలకు అనుసంధానంగా ఉంటూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు చేరవేస్తూ దుర్మార్గపు ప్రభుత్వాన్ని సాగనంపాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రొద్దం నరసింహులు, చిన్నప్పయ్య, మండల కన్వీనర్ లు నరహరి, సోమశేఖర్, సిద్దలింగప్ప, సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మండలాలలోని అన్ని గ్రామలపార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, అన్ని వయసుల వారికి విద్య విషయంలో ఎంతో ఉపయోగకరమైన దేవాలయం అని రిటైర్డ్ ఉద్యోగి ముత్యాలప్ప, ఎల్ఐసి ఏజెంట్ నాగరాజు, ఉపాధ్యాయులు కమల తెలిపారు. ఈ సందర్భంగా రెండవ రోజు పట్టణములోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో మంగళవారం పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శన విద్యార్థిని, విద్యార్థులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యకు సంబంధించిన పుస్తకాలు ఎవరి దగ్గరైనా ఉన్న ఎడల, వాటిని గ్రంథాలయానికి విరాళంగా ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, గంగాధర్, శివమ్మ, ముకుంద, అధిక సంఖ్యలో పాఠకులు పాల్గొన్నారు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నూతన పుస్తకాలను ముదిగుబ్బ ఎండీఓ విజయలక్ష్మి ప్రారంభించారు. శాఖ గ్రంథాలయం నందు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ ఉమా మోహన్ రెడ్డి, కార్యదర్శి రమా సహకారం తో స్థానిక గ్రంధాయానికి 50వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలను గ్రంథాలయ అధికారి బొజ్జే నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూశాఖా గ్రంథాలయం ద్వారా పాఠకులకు పుస్తక ప్రదర్శనను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఎంపీడీవో విజయలక్ష్మి గ్రంథాలయం సభ్యత్వం తీసుకుని సభ్యురాలుగా చేరడ మైనది, అందరూ సభ్యులుగా చేరి,విలువైన పుస్తక సంపదను ఉపయోగించుకోవాలని, 100 రూపాయలు సభ్యత రుసుమును చెల్లించి సభ్యులుగా చేరితే పుస్తకాన్ని ఇంటికి తీసుకెళ్లి 15 రోజుల వరకు మీ వద్దనే ఉంచుకుని చదువుకోవచ్చని, సభ్యత్వం లేని యడల గ్రంథాలయ భవనంలో కూర్చుని ఏ పుస్తకమైనా చదవవచ్చని, గ్రంథాలయంలో ఉన్న విలువైన పుస్తక భాండాగారాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోశాఖ గ్రంధాలయ అధికారి బొజ్జే నాయక్, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు,పంచాయతీ కార్యదర్శులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: విజ్ఞానంతోనే జీవితాలలో సమూలమైన మార్పులు వస్తాయని ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ మహమ్మద్ తెలిపారు. మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 55వ వారోత్సవాల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. స్వాతంత్ర సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు చిన్నపిల్లల కథలు నవలలు ఆధ్యాత్మిక పుస్తకాలతో పాటు ఇతిహాసాల పుస్తకాలు ప్రదర్శించి వాటి ప్రతిష్ట గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మస్తాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ అధికారి కె. జయరాం తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా మంగళవారం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం నిర్వహించారు. విద్యార్థుల దశ నుండి పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు అవరోదించాలన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. అనంతరము విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాల్మీకి శంకర్, ఉద్యోగులు మహమ్మద్, వెంకటరమణ అప్ప, వెంకటప్ప మరియు పాఠకులు అటెండర్ మునీరు పాల్గొన్నారు.

లేపాక్షి: 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శాఖ గ్రంథాలయం లేపాక్షి నందు పుస్తక ప్రదర్శన గ్రంథాలయ కర్త జయసింహారాజు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసారు. జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, కథల పుస్తకాలు, నవలలు, రామాయణం, మహాభారతం, తదితర పుస్తకాలను ప్రదర్శించారు. ఈ పుస్తక ప్రదర్శనను లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాటు అధ్యాపకులు గంగరాజు, క్రిష్టప్ప, పెద్దయ్య, హరిప్రసాద్ లు సందర్శించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు చదవడం వలన కలిగే ప్రయోజనాలతో పాటు విజ్ఞానంను అలవరుచుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రంథాలయంకు వచ్చే జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదవడం వలన పోటీ పరీక్షల్లో నెగ్గి ఉద్యోగాలు పొందవచ్చన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-సోమందేపల్లి: సోమందేపల్లి మండలం పరిధి మండ్లీ పంచాయితీ,ఎస్సీ కాలనీ, కొల్లుకుంట మరియు రూకులపల్లి గ్రామాల్లో పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే శంకర నారాయణకి అపూర్వ ఘన స్వాగతం పలికారు. ప్రతి కుటుంబానికి నవరత్న పథకాలు వివరిస్తూ లబ్ది పొందని వారికి ఎందుకు రాలేదు అని వివరిస్తూ, అక్కడే అధికారుల సమక్షంలో పరిష్కారం చూపుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, జెడ్ పి టి సి డిసి అశోక్, స్థానిక సర్పంచ్ కెపి కిష్టప్ప, వైస్ ఎంపీపీ రత్నమ్మ నారాయణ, ఎంపీటీసీ పుష్ప రామాంజనేయులు ఎంపీటీసీలు , సర్పంచులు, సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా చాతిలో నొప్పి రావడంతో రవికుమార్(56)ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా నడంపల్లిలో పనిచేస్తున్న తన స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఆయన సొంత గ్రామం గుట్టూరు చాలా ఏళ్ల నుంచి పెనుకొండ పరిసరాల ప్రాంతాలలో పనిచేస్తూ ఉన్నాడు ఆయన మృతి తెలిసిన వెంటనే 18 వ వార్డు కౌన్సిలర్ వైశాలి జయశంకర్ రెడ్డి మరియు 17వ వార్డు కౌన్సిలర్ రామాంజనేయులు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

వానవోలులో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

విశాలాంధ్ర-గోరంట్ల: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలంలోని వానవోలు గ్రామం వద్దగల జగనన్న కాలనీలో దగ్ధం చేశారు, దిష్టిబొమ్మను ఊరేగిస్తూ మహిళలు చీపుర్లతో కొడుతూ జనసేన పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అలాగే ఇల్లు లేని లబ్ధిదారులు జగనన్న కాలనీ లలో ఇల్లు నిర్మించుకుంటుంటే జనసేన పార్టీ కార్యకర్తలు అన వసరంగా రాజకీయాలు చేస్తూ ఇల్లు కూడా కట్టుకొని ఇవ్వ కుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే జనసేన పార్టీ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సింగిల్ విండో అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సర్పంచ్ శ్రీరాములు, ఉపసర్పంచ్ బుల్లెట్ బాబు, వైసిపి నాయకులు ఈశ్వరయ్య, శ్రీనివాసులు, మేదర శంకర, హరి ఎంపిటిసి హరి, ఓబుల్ రెడ్డి, రంగయ్య, నరసింహామూర్తి, సర్పంచ్ పార్వతి రమణ నాయక్, ఎంపీటీసీ గాయత్రి గోవర్ధన్ నాయక్, గాజుల శీన, ఉగ్రరంపల్లి సీన,తో మహిళలు పాల్గొన్నారు.



కృష్ణ మృతి పట్ల పల్లె సంతాపం

విశాలాంధ్ర-పుట్టపర్తి: సినీ నటుడు సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం పల్లె ఒక ప్రకటన విడుదల చేస్తూ కృష్ణ లేని లోటు చిత్ర సీమకు తీరని లోటు అన్నారు. సాహసం చేసి వినూత్నంగా ఎన్నో సినిమాలు తీసి కొత్త వరవడిని సృష్టించారన్నారు. తెలుగు చలనచిత్ర సీమలో బాలీవుడ్ కు తీసుపోని విధంగా సొంతంగా సినిమాలు నిర్మించి జేమ్స్ బాండ్ అంటే ఇలా ఉంటారని ఆయన నటన ద్వారా నిరూపించాడన్నారు. పట్టణంలో కృష్ణ అభిమానులు పలువురు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

సీపీఐ నాయకుల సంతాపం

సినీ నటుడు సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం వేమయ్య యాదవ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ కృష్ణ లేని లోటు చిత్ర సీమకు తీరని లోటు అన్నారు. సాహసం చేసి వినూత్నంగా ఎన్నో సినిమాలు తీసి కొత్త వరవడిని సృష్టించారన్నారు. తెలుగు చలనచిత్ర సీమలో బాలీవుడ్ కు తీసుపోని విధంగా సొంతంగా సినిమాలు నిర్మించి జేమ్స్ బాండ్ అంటే ఇలా ఉంటారని ఆయన నటన ద్వారా నిరూపించాడన్నారు. పట్టణంలో కృష్ణ అభిమానులు పలువురు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

పలువురికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మండల పరిధిలోని ఓబుల నాయన పల్లి గ్రామానికి చెందిన బోయ ధనుంజయ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికావడం జరిగింది. అంతేకాకుండా తలకు ఆపరేషన్ కూడా చేయించడంతో, సమాచారం అందుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి మంగళవారం ఆ గ్రామానికి చేరుకొని, ధనంజయను, అదేవిధంగా అదే గ్రామానికి చెందిన సాకే నాగప్ప పాము కరవడంతో చికిత్స పొందుతున్న వారిని కూడా పరామర్శించి, ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు, ధైర్యము చెప్పి, ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని వారు అందజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామాంజనేయులు, సీనియర్ నాయకులు లింగాల ప్రకాష్ రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, జిల్లా ఐటి కోఆర్డినేటర్ పసల శ్యాంసుందర్, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సినీ రంగానికి కృష్ణ మృతి తీరని లోటు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సూపర్ స్టార్ కృష్ణ సి మృతి సినిమా రంగానికి తీరని లోటు అని, వారు సినిమా పరిశ్రమలకు చేసిన సేవలు మరువరానివని, 25 వ వార్డు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్, కృష్ణ అండ్ మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు మేడాపురం వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున కృష్ణ మృతి పట్ల, పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సినీ పరిశ్రమలో మకుటం లేని మా రాజుగా వెలిగాడని, పలు భాషల్లో కూడా నటించి ప్రేక్షకుల మనుషుల్లో స్థానం కల్పించుకున్నాడని తెలిపారు. పద్మాలయ స్టూడియోని స్థాపించి ఎందరో సినీ కార్మికులకు ఉపాధి కల్పించిన ఘనత కృష్ణ కే దక్కిందన్నారు. 350 సినిమాలకు పైగా నటించిన ఆయన, ఎప్పటికీ అభిమానుల హృదయాలలో నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రమణ, గోవిందు, రామకృష్ణ, శ్రీరాములు, నరేష్ ,మహేష్, ఓబులేసు, భాష, వెంకట రాముడు, తదితరులు పాల్గొన్నారు.